ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disitrcts
సంపుటి - 02 సంచిక -12 పేజీలు - 08 వెల - 06/-
గురువారం 24 ఏప్రిల్ 2025

# పాక్ కుట్రే..!

## పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత ప్రభుత్వం





**ఉగ్రదాడి వెనుక బయటి శక్తుల ప్రమేయంపై ఆధారాలు లభ్యం**

**భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ నిర్ణయం**

**భారత్ లోని పాక్ టూరిస్టులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఆదేశం**

**వాఘా-అటారీ చెక్ పోస్ట్ నిలిపివేత**

**న్యూఢిల్లీ/ ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడి ఘటనలో "బాహ్య శక్తుల హస్తం" ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి కావడంతో, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. దేశ భద్రతకు సంబంధించిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ మేరకు కీలక చర్యలకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా దశాబ్దాల నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడం, అటారీ-వాఘా సరిహద్దును తక్షణమే మూసివేయడం వంటి ప్రధాన నిర్ణయాలున్నాయి. భారత్ తీసుకున్న అత్యంత కీలకమైన చర్యల్లో 1960 నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిరవధికంగా నిలిపివేయడం ఒకటి. ఈ ఒప్పందం ప్రకారం సింధు, దాని ఉపనదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకుంటున్నాయి. పాకిస్థాన్‌లోని కోట్ల మంది ప్రజలకు ఈ నదులే ప్రధాన నీటి వనరు. మిగతాది 2లో...

## ఉగ్రవాద చర్యలు సమాజానికి
# మాయని మచ్చ

**ఉగ్రదాడిలో తెలుగు వ్యక్తులు మృతి :సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు**



**ఫహల్గామ్ ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగు వ్యక్తుల మృతి**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు**

**ఉగ్రవాదం ద్వారా ఇప్పటివరకు ఎలాంటి లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టీకరణ**

**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో చెందిన ఇద్దరు తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ విషాద ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉగ్రవాదుల దాడిలో తెలుగు సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మిగతాది 2లో...

## కృష్ణా జలాల పునఃపంపిణీపై..
# కేంద్ర గెజిట్‌ను రద్దు చేయండి

**ట్రైబ్యునల్‌కు అదనంగా ఇచ్చిన టీవోఆర్ చెల్లదు**

**సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ వాదనలు**

**విభజన చట్టం ప్రకారం ఇప్పటికే కేటాయింపులు**

**వాటిని మళ్లీ పరిశీలించాలనడం తగదు**

**అంతర్రాష్ట్ర చట్టం సెక్షన్-3తో మాకు అన్యాయం: ఏపీ**



2లో

## నేరస్తులను
# వదిలిపెట్టం..!

## వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి

**అంత్యక్రియల్లో పాల్గొన్న సిఎం, మంత్రులు**

**హంతకులను వదిలేది లేదని హెచ్చరిక**

**కత్తిపోట్లను చూస్తే ఇంత దారుణంగా హత్యచేస్తారా అనిపించింది**

**ఎక్కడున్నా పట్టుకుని శిక్షిస్తామని వెల్లడి**

**చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

**ఒంగోలు,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మిగతాది 2లో...

## ఉగ్రదాడికి నిరసనగా వైసిపి క్యాండిల్ ర్యాలీ




2లో

**జగన్ పిలుపుతో కొవ్వొత్తుల ప్రదర్శన**

**దాడిని తీవ్రంగా ఖండించిన మాజీసిఎం జగన్**

# పీఎస్ఆర్ కు రిమాండ్

**నటి జత్వానీ కేసులో వచ్చే నెల 7 వరకు రిమాండ్**

**బుధవారం పీఎస్ఆర్ ను కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు**

**కోర్టులో స్వయంగా వాదనలు వినిపించుకున్న పీఎస్ఆర్**



**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీపై వేధింపులకు సంబంధించి నమోదైన కేసులో ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుకు కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 7 వరకు పీఎస్ఆర్ ను రిమాండ్ కు పంపుతూ బుధవారం కోర్టు తీర్పు వెలువరించింది. పీఎస్ఆర్ ను అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు బుధవారం ఉదయం థర్డ్ ఏసీజేఎమ్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి ఛాంబర్‌లో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా తనపై నమోదైన కేసుకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట లాయర్‌తో కలిసి పీఎస్ఆర్ స్వయంగా వాదనలు వినిపించారు. జత్వానీ కేసులో ఏం జరిగిందనే అంశాలను జడ్జికి వివరించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తన పాత్ర లేకపోయినా తన మీద కేసు పెట్టారని వాదించారు. తనపై తప్పుడు కేసు నమోదు చేశారని, తనకూ ఈ కేసుకు సంబంధం లేదని పీఎస్ఆర్ తెలిపారు

## ఎన్నికల కేసు కొట్టివేతకు
# రేవంత్ పిటిషన్

**హైదరాబాద్,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. మిగతాది 2లో...



# ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

## ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

**81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు**

**93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా**

**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులుమిగతాది 2లో...



వందశాతం మార్కులు సాధించిన నేహాంజని

# నేరస్తులను వదిలిపెట్టం



(మొదటి పేజీ తరువాయి)
సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒంగోలులో టీడీపీ నేత హత్య తీవ్ర కలకలం రేపింది. టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణహత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్యని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. కత్తుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరయ్య చౌదరి హత్య జీర్ణించుకోలేకపోతున్నానని బాబు అన్నారు. నిన్న నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది.. హత్య పైన నిన్నటి నుంచి అన్ని విధాల అన్వేషిస్తున్నాం.. 12 టీములతో దర్యాప్తు చేస్తున్నాం.. కరుడు కట్టిన నేరస్తులతో హత్య చేయించారు.. 53 చోట్ల కత్తిపోట్లు-ఉన్నాయి. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అని పిస్తుంది.. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అన్నారు. యువగళం సమయంలో 100 రోజులు నారా లోకేష్ తో తిరిగారు.. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో రైతులకు అండగా నిలబడ్డాడు.. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజక వర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారు.. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేక పోతున్నా.. సీసీటీవీ కెమెరాల నుంచి క్లూస్ కూడా తీసుకుంటున్నాం.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వండి.. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతాం, కఠిన శిక్ష విధిస్తాం.. మా కుటుంబ సభ్యుల లాగా వీరయ్య కుటుంబాన్ని చేసుకుంటాం.. నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తాం.. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదు.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని.. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు.. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని సిఎం వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ ముఖ్యనేత, ఎన్‌జీపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురయ్యారు. వంటిపై మొత్తం 38 కత్తిపోట్లు ఉండటాన్ని బట్టి చూస్తే ఆయన్ను ఎంత కర్కశంగా పొడిచారో అర్థమవుతోంది. ఈ ఘటనతో నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. యావత్తు పార్టీశ్రేణుల్లో ఆందోళన నెలకొంది. నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని వీరయ్య కార్యాలయంలోకి ప్రవేశించిన నలుగురు యువకులు కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి 7.30 ప్రాంతంలో ఈ హత్య జరిగింది. నాగులుప్పలపాడు మండలం
అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ఒంగోలు నగరంతోపాటు ఉమ్మడి జిల్లాలోని రాజకీయ, వ్యాపార వర్గాల వారందరికీ సుపరిచితుడు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు దగ్గర బంధువుగా తొలుత ప్రజలకు పరిచయమైన వీరయ్యచౌదరి క్రమంగా రాజకీయ వ్యాపార వర్గాల్లో ఎదుగుతూ వస్తూ ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతగా బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. గతంలో 2014-19 మధ్య నాగులుప్పలపాడు ఎంపీపీగా పనిచేసిన వీరయ్యచౌదరి గత పదేళ్లుగా రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఊహించని రీతిలో జరిగిన హత్యతో ఒంగోలు ప్రజానీకం ఉలిక్కిపడ్డారు.

# ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

**: పోలవరం పనులపై మంత్రి నిమ్మల**



పోలవరం ప్రాజెక్టు పనులు, ముఖ్యంగా ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఈ ఖరీఫ్ నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తితో కలిసి తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద నిర్మిస్తున్న పంపా ఆక్విడెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు. "ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు పోలవరం ఎడమ కాలువను సందర్శించి, జూన్ 25 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకునేందుకు తక్షణమే రూ.1200 కోట్లు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించాం" అని మంత్రి వివరించారు.
ఎడమ కాలువ పనులను మొత్తం 8 ప్యాకేజీలుగా విభజించి ఏకకాలంలో పనులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల పనులు క్లిష్టంగా ఉన్నాయని, ముఖ్యంగా పంపా ఆక్విడెక్ట్ వద్ద ఇటీవల వరకు నీరు నిలిచి ఉండటం, ఇప్పుడు నీటిని తోడి లోతుగా ఫౌండేషన్ పనులు (సుమారు 100 అడుగుల లోతు) చేయాల్సి రావడం సవాలుగా ఉందని అన్నారు.
పోలవరం ప్రధాన డ్యామ్ పనుల పురోగతి గురించి మాట్లాడుతూ, డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఏప్రిల్ 20 నాటికి 200 మీటర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే రెండు కట్టర్లు పనిచేస్తుండగా, ఈ నెలాఖరుకు మూడో కట్టర్ రానుందని చెప్పారు. డిసెంబర్ 2025 నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.
మొత్తం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే సాంకేతిక అంశాలు అనుకూలిస్తే 2027 జూన్ నాటికి, అంటే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఓదార్పు అండగా ఉంటామన్న అమిత్ షా



**శ్రీనగర్ ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్‌ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా



ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# కృష్ణా జలాల పునఃపంపిణీపై.. కేంద్ర గెజిట్‌ను రద్దు చేయండి

**న్యూఢిల్లీ/ ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):**
తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకానికి బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు కేంద్రం జారీ చేసిన నూతన అదనపు మార్గదర్శకాలు (టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్-టీవోఆర్) సరికాదని ఆంధ్రప్రదేశ్ తెలిపింది. అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం-1956లోని సెక్షన్-3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ చేపడితే తనకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తంచేసింది. సదరు టీవోఆర్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరింది. నదీ పరివాహక ప్రాంతం, ప్రస్తుత నీటివాడకం లెక్కల ఆధారంగానే గతంలో నీటి కేటాయింపులు చేశారని, ఇప్పుడు పునఃపంపకాల కోసం ట్రైబ్యునల్‌కు విధివిధానాలు ఖరారు చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని తెలిపింది. ఈ మేరకు ఏపీ దాఖలుచేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఆంధ్ర తరఫున సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదనలు వినిపించారు. కేంద్ర నిర్ణయం ఆమోదయోగ్యం కాదని, నదీ జలవివాద చట్టం ప్రకారం బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు ఇలా అదనపు అంశాలు పరిశీలించే అధికారం లేదని తెలిపారు. విభజన చట్టం ప్రకారం నీటి కేటాయింపులకు రక్షణ ఉందని, ఇప్పటికే సెక్షన్ 89ఏ, బీ కింద ట్రైబ్యునల్ తెలుగు రాష్ట్రాల మధ్య నీటిని ప్రాజెక్టుల వారీ కేటాయింపులపై పరిశీలిస్తుండగా.. కొత్త నియమ నిబంధనలు చేర్చడం తగదన్నారు.%ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య కృష్ణా జలాల పంపిణీలో భాగంగా ఉమ్మడి రాష్ట్రానికి గతంలో 811 టీఎంసీలు కేటాయించారని గుర్తుచేశారు. విభజన తర్వాత ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని.. వెల్లడించారు. ఇప్పుడు వీటిని మళ్లీ మొదటి నుంచి పరిశీలించేలా విధివిధానాల ఖరారు తగదని, దీనివల్ల ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందని.. దీనిని సవరించే అధికారం, హక్కు కేంద్రానికి లేవన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీలకు బచావత్ ట్రైబ్యునల్ 2013లోనే ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరుపుతూ తీర్పు ఇచ్చినా.. న్యాయపరమైన వివాదాల కారణంగా అమల్లోకి రాలేదని.. ఈ తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాల నడుమ నీటి పంపకాలపై రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89కు భిన్నంగా కేంద్రం ఏకపక్షంగా కొత్త టీవోఆర్ విడుదల చేసిందని తెలిపారు. కోర్టు సమయం ముగియడంతో తదుపరి వాదనలు గురువారం వింటామని.. సమయం సరిపోదనుకుంటే ఇంకో రోజు కూడా వింటామని ధర్మాసనం స్పష్టం చేసింది. గురువారం సమగ్ర సమాచారం ఇస్తామని గుప్తా తెలిపారు.

**పూర్వాపరాలివీ..:**
రాష్ట్ర విభజన జరిగాక కృష్ణా జలాల పంపకాలపై కొత్త ట్రైబ్యునల్ వేయాలని తెలంగాణ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2023లో 2 రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, జగన్ ఢిల్లీలో అప్పటి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసినప్పుడు కూడా.. కొత్త ట్రైబ్యునల్ వేయాలని తెలంగాణ కోరింది. అయితే సుప్రీంకోర్టులో కేసును ఉపసంహరించుకోవాలని షెకావత్ సూచించడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం కేసు వాపస్ తీసుకుంది. దరిమిలా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 అక్టోబరు 6న కేంద్రం కొత్త టీవోఆర్‌తో గెజిట్ విడుదల చేసింది. అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం-1956లోని సెక్షన్ 3 ప్రకారం పునఃపంపిణీని పరిశీలించాలని ట్రైబ్యునల్‌కు సూచించింది. దీనిని ఏపీ సవాల్ చేసింది

# ఏపి టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)
ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని అన్నారు. 1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ- నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. పదోతరగతి రెగ్యులర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలతో పాటు వీటిని కూడా మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఓపెన్ ఎస్.ఎస్.సి పరీక్షలు 26,679 మంది రాయగా, ఇంటర్ పరీక్షలకు 63,668 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదిలో 37.93 శాతం, ఇంటర్ లో 53.12 శాతంఉత్తీర్ణత నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ అడ్మిషన్ నెంబర్ లేదా రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు.రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 26 నుంచి మే 5 వరకు విద్యార్థులు ఏదైనా ఏపీ ఆ÷-లనైన్ కేంద్రంలో రుసుం చెల్లించవచ్చని అధికారులు సూచించారు. ఒక్కో సబ్జెక్టు రీ- కౌంటింగ్ కోసం రూ.200, జవాబు పత్రాల రీ-వెరిఫికేషన్ కోసం రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేరొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా వైసిపి క్యాండిల్ ర్యాలీ

**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):**పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శాంతి ర్యాలీ చేపట్టింది. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ లో పాల్గొన్నారు. పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణమూర్తి, అధికార ప్రతినిధులు కారుమూరి వెంకటరెడ్డి, శివశంకర్, మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, మంగళగిరి ఇన్‌ఛార్జి వేమారెడ్డి, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో క్యాండిల్ ర్యాలీలు చేపట్టింది. ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీలు నిర్వహించాలని పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా పేర్కొన్న వైఎస్ జగన్.. దేశం అంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. పహల్గాం ఘటనలో పలువురు మరణించండం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాంతిర్యాలీకి పిలుపునిచ్చారు. ఈ మేరకు, పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ బుధవారం సాయంత్రం అన్నీ జిల్లా కేంద్రాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని ఆదేశించారు. వైఎస్ జగన్ పిలుపుతో సాయంత్రం పార్టీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు.
పహల్గాం ఉగ్రదాడిలో తెలుగు ప్రజల మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగన్.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి విని షాకయ్యా. ఈ పిరికిపందల హింసాత్మక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ

(మొదటి పేజీ తరువాయి)
ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని ఆ కుటుంబాలకు ఇవ్వాలని ఆకాంక్షించారు.
ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే, ఉగ్రవాదం, హింస ద్వారా ఏ లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టమవుతుందని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కేంద్రం తీసుకుంటున్న దృఢమైన, నిర్ణయాత్మక చర్యలకు తమ సంఘీభావం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘోరానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

# ఎన్నికల కేసు కొట్టివేతకురేవంత్ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)
విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

**భారత్ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్ర**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** పహల్గాం సమీప బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జనసేన అధినేత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం అని, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బైసరన్ లోయలోకి సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను పవన్ కల్యాణ్ అవనతం చేశారు. 'పహల్గాంలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చనిపోయిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు- సంతాప దినాలను పాటిస్తుంది. పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటి-కై-నా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరలా జరగకుండా చూడాలి. భారత సాయుధ దళాలపై పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం, కలిసి కట్టుగా ఉందాం' అని పవన్ కల్యాణ్ టీ-÷-వట్ చేశారు.

# కప్పట్రాళ్ల సర్పంచ్ వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు జిల్లా కోడుమూరులో జరిగిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మేనల్లుడు, దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామ సర్పంచ్ చెన్నమనాయుడు వివాహా కార్యక్రమంలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..ఈ సంధర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి , శుభాకాంక్షలు తెలిపారు.. అంతకుముందు ఎం.పి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు..

## జమ్మూకాశ్మీర్ లో ఉగ్ర దాడిని ఖండించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
జమ్మూకాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో ఖండించారు. ఉగ్రవాదుల దాడిలో 26 మంది మరణించడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు.. మృతుల్లో ఇద్దరు తెలుగు వారు ఉండటం అత్యంత బాధాకరమన్నారు.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఎం.పి నాగరాజు... మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు..

# మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 2జులకల్ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపల్ దిల్షాద్ తెలిపారు. 600 కి 575 మార్కులు జయలక్ష్మి సాధించి స్కూల్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు.ఉషారాణి 600 కి 570 మార్కులు, గుణదీప్ సాయి 600 కి 551 మార్కులు తమ విద్యార్థులు సాధించారని ప్రిన్సిపల్ దిల్షాద్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను జులకల్ మోడల్ స్కూల్ పాఠశాలలో సన్మానించారు.ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల్లో జనరిక్ మందులు అందుబాటులో ఉంచాలి

**: కొత్తూరు సత్యం**



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో జనరిక్ మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా కోరారు . బుధవారం ఉదయం ప్రజాభవన్ ఆవరణలో ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు జనరిక్ మందులు రాయాలని, అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రిలో జనరిక్ మందులు దుకాణాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వైద్యం ఖర్చులు కంటే మందుల ఖర్చు ఎక్కువగా ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన ఆశించినంత ఫలితం దక్కడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ ఆసుపత్రిలో జనరిక్ మందుల దుకాణాన్ని చేసేందుకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు . ప్రతి వైద్యుడు జనరిక్ మందులు అనారోగ్యానికి గురైన వారికి మందులు రాసి ఇవ్వాలని ఆయన కోరారు. తాము సూచించిన దానిని ప్రభుత్వం స్పందించి తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రజలకు అందుబాటులో మందులు ఉండాలని ఆయన కోరారు

# ట్రాన్స్ జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు




**కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 23 (ఉంది రిపబ్లిక్ న్యూస్)**
న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి ఆదేశాల మేరకు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , ఈ రోజు అనగా 23-04-2025 న న్యాయ సేవ సదన్ నందు ట్రాన్స్జెండర్ల హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ట్రాన్స్జెండర్ల ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న పథకాలు గురించి తెలియజేశారు. వారికి ఐడి కార్డ్స్ టిజి ఐడిల నేషనల్ పోర్టల్ లో అప్లై చేసుకొంటే వస్తాయని తెలిపారు. కొంతమంది ట్రాన్స్ జెండర్స్ తమకు ఐడి కార్డ్స్ మరియు రేషన్ కార్డులు లేవని జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్డ్స్ లేనందువలన తమకు పింఛన్లు రావడం లేదని తెలిపారు. జడ్జి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దివ్యాంగులు మరియు ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా గారు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ కు ఉన్న వివిధ గవర్నమెంట్ పథకాల గురించి వారికి వివరించారు. ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి కల్పన కొరకు వివిధ బ్యాంకుల నుండి ఆన్లైన్ లో లోన్లు ఎలా తీసుకోవాలో వాటి గురించి కూడా వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ లోన్ కావాలనుకున్నవారు ఈనెల 14.4. 2025 నుంచి వచ్చే నెల 13.5 2025 లోపల ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు వారికి సబ్సిడీ కూడా లభించును అని తెలిపారు. ప్యానల్ న్యాయవాది హేమలత గారు మాట్లాడుతూ న్యాయ సహాయం లభించడంలో తోడ్పడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్జెండర్ల లీడర్లు వీణా రెడ్డి, శ్రీవాణి, పావని, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు .

# పదవ తరగతి ఫలితాలలో శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులదే హావా...





**గడివేముల.రిపబ్లిక్ న్యూస్. (ఏప్రిల్ 23:** 2024-25 సంవత్సరం గత నెల మార్చి 17 నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. నిర్వహించిన పరీక్షల ఫలితాలను బుధవారం నాడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. మండల వ్యాప్తంగా శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు మొత్తం 101 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 90 మంది పాసయ్యారు. జె స్వామినాథ అనే విద్యార్థి 600కు 579 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. రెండవ టా పర్ గా శ్రీ భారతి 600 గాను 577 మార్కులు సాధించారు. మూడవ టాపర్గా కే త్రివేణి 600కు 573 మార్కులు సాధించింది. 14 మంది విద్యార్థులు విద్యార్థులు 500 పైగా మార్కులుసాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరం తెలిపారు. అధిక మార్పు సాధించి మండల టాపరుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు, రాఘవేంద్రరావు అభినందించారు. అనంతరం మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలనందు 40 మంది విద్యార్థినిలకు గాను 32 మంది విద్యార్థినిలు పాసయ్యారని ప్రిన్సిపల్ రూబీన తెలిపారు. ఆదర్శ పాఠశాల నందు 72 మంది గాను 59 మంది పాసయ్యారని ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71 మంది గాను 42 మంది పాసయ్యారు. కరిమద్దల జిల్లా పరిషత్ పాఠశాల నందు 23 మంది విద్యార్థులకు గాను 20 మంది పాసయ్యారు. గడిగరేవుల జిల్లా పరిషత్ పాఠశాలలో 69 మందికి గాను 52 మంది పాసయ్యారు. గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 96 మంది గాను 61 మంది పాసయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్టరీ ఇమ్మానియేల్ తెలిపారు. దుర్వేసి గ్రామంలోనీహెచ్ జి ఎన్ పాఠశాల 24 గాను 23 మంది పాసయ్యారు. గడివేముల సెయింట్ పాల్స్ చెందిన విద్యార్థులు 22 మంది గాను 19 మంది పాసైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన వైసిపి పి ఏ సీ సభ్యులు



**కర్నూలులో ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)**
జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని వైస్సార్సీపీ పి ఏ సీ సభ్యుడు హఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ముష్కర మూకల పిరికిపంద చర్యగా పేర్కొంటూ, దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదని ఆయన చెప్పారు.పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని హఫీజ్? ఖాన్? అన్నారు.ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు.

# పది ఫలితాలలో కర్నూలు జిల్లా శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**అభినందించినశ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ.జీ.యం సురేష్**



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్ :**
పదవ తరగతి ఫలితాలలో కర్నూలు జిల్లా శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీయం సురేష్ తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కర్నూలు జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయని ఆ విద్యా సంస్థల ఏటీఎం సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏటీఎం సురేష్ మాట్లాడుతూ... కర్నూలు జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో మొత్తం 600 మార్కులకు గాను కర్నూలు జిల్లాలో అత్యధిక మార్కులు సాధించడం జరిగిందన్నారు.597/1, 596/4, 595/1, 594/3, 593/3, 592/4,591/10 మార్కులు విద్యార్థులు సాధించడం జరిగింది అన్నారు.590 పైన మార్కులు 31 మంది సాధించారు,580 పైన మార్కులు 123 మంది సాధించారు,575 పైన మార్కులు 171 మంది సాధించారు,550 పైన మార్కులు 373 మంది సాధించారు,500 పైన మార్కులు 692 మంది సాధించారని ఆయన తెలిపారు.ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడ సులువుగా అర్థమయ్యేట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, కృషి చేసిన ప్రిన్సిపల్ లకు, కోఆర్డినేటర్స్ కు, డీన్స్ కు, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బందికి శ్రీ చైతన్య కర్నూలు జిల్లా ఏజీఎం సురేష్ మరియు అర్.ఐ.లు కృతజ్ఞతలు తెలిపారు.

# మునగలపాడు సమ్మర్ స్టోరేజ్ పంప్ హౌస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





**కర్నూలు పాణ్యం ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 23)**
కల్లూరు అర్బన్ పరిధిలోనీ 16 వార్డ్ లలో గత కొన్ని రోజులుగా త్రాగు నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడడం వలన ఎమ్మెల్యే దృష్టికి రావడం తో ఈరోజు అశోక్ నగర్ పంప్ హౌస్ మరియు మునగలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నీ ఆకస్మికంగా తనిఖీ చేసి వేసవికాలం లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి,త్రాగు నీటీ సరఫరా లో ఇబ్బంది లేకుండా చూడాలని,త్రాగు నీటి సరఫరా సమయాన్ని పెంచాలని ఆదేశించిన పాణ్య%శీ% ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

# పాలకుర్తి వాసికి.. సీఎంఆర్ ఎఫ్ మంజూరు

**లక్ష రూపాయల చెక్కు అందజేసిన కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి**



**కోడుమూరు, ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
కోడుమూరు మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన సానియా తండ్రి మునీర్ కి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోడుమూరు ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి రూ.1,08968 రూపాయల చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సానియా తండ్రి మునీర్ మాట్లాడుతూ తమ ఆర్థిక పరిస్థితి బాలేక హాస్పిటల్ లో అప్పు చేసి ట్రీట్మెంట్ తీసుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఆర్థిక పరిస్థితిని ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలని విన్నవించారు. ఎమ్మెల్యే సూచనతో సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోగా మాకు లక్ష ఎనిమిది వేల తొమ్మిది అరవై ఎనిమిది రూపాయలు చెక్కు మంజూరైందని, ఆ చెక్కును ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అందజేసినట్లు బాధితులు మునీర్ వెల్లడించారు. తమకు సహాయం చేసిన ఎంఎల్ఏ బొగ్గుల దస్తరి , సిఎం చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 10వ తరగతి ఫలితాల్లో మాంటిస్సోరి విజయకేతనం


P AFRA ALMAS


SHAIK SHABAAZ NEHAAN


G SAI CHAITANYA

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)** నేడు వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక ఏ-క్యాంపులోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు 142 మంది పరీక్షకు హాజరై, అత్యధిక మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. పి. అఫ్రు అల్మస్ 600 మార్కులకు గాను 591 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో, ఎస్. షాబాజ్ నేహాన్ 590 మార్కులతో ద్వితీయ స్థానంలో, జి. సాయి చైతన్య 585 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్గారు, ప్రధానోపాధ్యాయురాలు రమాజ్యోతి, సమన్వయకర్తలు కళ్యాణి మరియు లక్ష్మీకాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## పదవ తరగతి ఫలితాలలో రవీంద్ర ప్రభంజనం



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు, ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక అబ్బాస్ నగర్ లోని రవీంద్ర పాఠశాలల విజయ ప్రభంజనం కొనసాగించింది. మొత్తం 600 మార్కులకు జి ధరణి(594),ఏ. తేజస్వి (594)మార్కులతో ప్రథమస్థానం పొందగా, యస్.కీర్తన (592),. కె. పవన్ కుమార్ ఆచారి(591).. మీనాక్షి బాయ్(590), యశ్వితా చౌదరి(590), శివ సాయి కేశవ (590)అనే విద్యార్థులు ఉత్తమ మార్కులు పొందారు 550 కి పైగా 77 మంది,500 మార్కులకుపైగా 127 మంది 450 కి పైగా 161 విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య , చైర్మన్ జి.వి.యం.మోహన్ కుమార్ , అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ , వైస్ చైర్మన్ జి వంశీధర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు జి పుల్లయ్య మాట్లాడుతూ పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో మొదటి మెట్టు అని అందుకు తగిన కృషిచేసి ఉత్తమ ఫలితాలు సాధించిన మిమ్ములను చూస్తూ ఉంటే నాకెంతో గర్వంగా ఉందన్నారు. ఇష్టంతో కూడిన కష్టం మనకు మంచి దారి చూపుతోందన్నారు చైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దృఢ సంకల్పంతో కష్టపడి చదివితే మార్కులు సాధించడం గొప్పేమీ కాదన్నారు. ప్రణాళికా బద్ధంగా నిర్లక్ష్యం చేయకుండా చదివితే ప్రతిదీ మనకు సాధ్యమే అన్నారు .భవిష్యత్తు ఎంతో ఆహ్లాదంగా ఉండాలంటే నేడు మనకు కష్టం తప్పదని,మెదడును నిరంతరం పరుగులు పెట్టించాలన్నారు. అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రవీంద్ర విద్యార్థులు ఒక కొత్త చరిత్రను తిరగరాస్తూ తమకు తామే పోటీగా నిలుస్తున్నామన్నారు. ఇంత అద్భుతమైన మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య, చైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్ , అకాడమిక్ అడ్వైజర్ డా. మమతా మోహన్ వైస్ చైర్మన్ జి వంశీధర్ లు అభినందించారు.









## 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ




**హొళగుంద:: ప్రతినిధి ఏప్రిల్ 23( రిపబ్లిక్ న్యూస్)** హొళగుంద మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో చదువుతున్న విద్యార్థులు ఎస్ ఎన్ సందేశ్ 584 మార్కులు ఎస్ ప్రవలిక 578 రంజిత్568 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నజీర్ అహ్మద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 248 విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ఉత్తీర్ణత శాతం 53 వచ్చిందని తెలిపారు పాఠశాల విద్యార్థి ఎస్ ఎన్ సందేశ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లాలోనే రెండవ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు సన్మానించినట్లు తెలిపారు. విద్యార్థులు మంచి భవిష్యత్తు భవిష్యత్తులో మంచిగా రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## నారాయణ విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** 20204-25 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారని క్లస్టర్ అన్వర్ భాష తెలిపారు. పది ఫలితాలలో రాణించిన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ముందుగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన అనంతరం క్లస్టర్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో స్కూలు తరుపున 590మార్కులు ముగ్గురికి, 580మార్కులు ఏడుగురికి, 550మార్కులు 26మందికి, 500మార్కులు 49మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రణాళిక బద్ధమైన పరీక్షలు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ, ఎప్పటికప్పుడు విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం వలన అత్యుత్తమ మార్కులకు సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు
# 594 మార్కులు సిరాక్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

**సిరాక్ పాఠశాల అధినేత జిఎండి ఇబ్రహీం**




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)** స్థానిక పాతబస్తీ నగరంలో సిరాక్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు కనీఫా ఫాతిమా 594, సాత్విక్ గౌడ్ 591, మహమ్మద్ ఫహద్ 587, ఆలియా జైమా 585 ,నస్రీన్ 585 వరుస విజేతలుగా నిలిచారు. 590 పైన ఇద్దరు 585 పైన ముగ్గురు 550 పైన 19 మంది 500 పైన 36 మంది విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు, .బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించారు. హర్షం వ్యక్తం చేసినారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ మునుపెన్నోడు లేని విధంగా 10వ తరగతి ఫలితాల్లో మా విద్యార్థులు విజయభేరి మోగించారు ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారు చేసినటువంటి ఉపాధ్యాయులను అభినందించారు 594 మార్కులు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ విజయం నాది కాదు విద్యార్థులది ఉపాధ్యాయులది నేను వారందరినీ ప్రోత్సహిస్తూ పాఠశాలను ఉన్నతమైన స్థానంలో నిలపాలన్నదే నా దేయం 594 మార్కులు రాష్ట్రస్థాయి ర్యాంకులు మా పాఠశాలకు రావడం చాలా గర్వకారణం అన్నారు ఇందుకు కృషి చేసిన సిరాక్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వజీరా ఖాతూన్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు అలాగే రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినటువంటి మా పాఠశాల విద్యార్థులకు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మేరి స్వప్న, సంగీతం మాస్టారు రమేష్ బాబు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రియాజ్, నవీన్, ఉమామహేశ్వరి, ఇమ్రాన బేగం, నాజిమా, సరిత ,రమాదేవి, యాస్మిన్, తబస్సు%శీ% పదవ తరగతి ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ, శకున్ బి ,శమంతకమణి ,రమ్యశ్రీ, కాజోల్ ఉపాధ్యాయబృందం నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో బాలికలదే హవా

**బండి ఆత్మకూరు మండలంలో 83 శాతం ఉత్తీర్ణత**

**591 మార్కులతో మండల టాపర్ గా నిలిచిన బండి ఆత్మకూరు హై స్కూల్ సుమంత్**

**రెండో స్థానంలో జడ్పీహెచ్ఎస్ ఎర్రగుంట్లకు చెందిన ఎన్. శృతి 584**


మండల టాపర్ సుమంత్ ను అభినందిస్తున్న విద్యాశాఖ అధికారుల దృశ్యం


శృతి 584


కావేరి 580

**బండి ఆత్మకూరు,ఏప్రిల్ 23, (రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బండి ఆత్మకూరు మండలం 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డిలు తెలిపారు. మండల వ్యాప్తంగా 431 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 356 మంది ఉత్తీర్ణత దీంతో ఉత్తీర్ణత శాతం 83గా నమోదయింది. ఇందులో బాలురు 79 శాతం బాలికలు 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు చెప్పారు. కాగా మండల వ్యాప్తంగా తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం వివరాలు ఇలా ఉన్నాయి. బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూలు 74 మంది పరీక్షలు రాయగా 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 88 శాతంగా నమోదయింది. జడ్పీహెచ్ఎస్ ఈర్నపాడు 60 మందికి 59 మంది ఉత్తీర్ణత శాతం 98శాతం ,జడ్.పి.హెచ్.ఎస్ లింగాపురం 23 మందికి 21 మంది ఉత్తీర్ణత శాతం 91, జడ్పీహెచ్ఎస్ సింగవరం 18 మందికి 11 మంది మాత్రమే పాసయ్యారు. 61 శాతం ఉత్తీర్ణత,జడ్.పి.హెచ్.ఎస్ నారాయణపురం 37 మందికి 25 మంది ఉత్తీర్ణత 68 శాతం ఉత్తీర్ణత,జడ్పీహెచ్ఎస్ ఎర్రగుంట్ల 32 మందికి 18 మంది పాస్ కాగా 56 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్ 92 మంది పరీక్షలు రాయగా 87 మంది విద్యార్థులు పాసయ్యారు. ఉత్తీర్ణత శాతం 95 గా నమోదయింది. కేజీబీవీ 38 మంది బాలికలు పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణత సాధించారు. 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ సంతజూటూరు 52 మందికి గాను 36 మంది ఉత్తీర్ణులయ్యారు. 70 శాతంఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. కాగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూలుకు చెందిన విద్యార్థి ఎన్. సుమంత్ 591 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు. జిల్లా పరిషత్ హై స్కూలు ఎర్రగుంట్లకు చెందిన ఎన్.శృతి 584 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. జిల్లా పరిషత్ హై స్కూల్ ఈర్నపాడు చెందిన వి.కావేరి 580 మార్కులు సాధించి మూడో స్థానం దక్కించుకుంది. వీరితోపాటు కస్తూరిబా పాఠశాలలో బాలికలు అత్యధిక మార్కులు సాధించారు. ఈ క్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో.. జిల్లాలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు









కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 23) జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని, పేకాట , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, %జజ% కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు. గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు . అదేవిధంగా ఎవరైనా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

# అమెరికాలోని విదేశీ విద్యార్థులకు ఊరట

**అమెరికాలో 133 మంది అంతర్జాతీయ విద్యార్థుల సెవిస్ రికార్డుల పునరుద్ధరణ.**

**మూర్తి లా ఫర్మ్ దావాతో జార్జియా ఫెడరల్ జడ్జి తాత్కాలిక ఉత్తర్వులు.**

**చిన్న కారణాలతో వీసాలు, సెవిస్ రద్దు చేసినట్లు ఆరోపణలు.**

**బాధిత విద్యార్థుల్లో 50 శాతం మంది భారతీయులే**




**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు, స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(సెవిస్) రికార్డుల రద్దు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూర్తి లా ఫర్మ్ దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందించిన జార్జియాలోని ఫెడరల్ జడ్జి, చట్టవిరుద్ధంగా 'సెవిస్' రికార్డులు రద్దు చేయబడిన 133 మంది విద్యార్థులకు తాత్కాలిక ఊరట కల్పించారు. వారి 'సెవిస్' రికార్డులను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశిస్తూ తాత్కాలిక ఉత్తర్వులు(టీఆర్ఓలు) జారీ చేశారు.
యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ , ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు ఇటీవల అనేక మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసి, వారి 'సెవిస్' రికార్డులను రద్దు చేస్తున్నాయి. చాలా సందర్భాలలో నేరారోపణలు రుజువు కాకపోయినా, కేవలం చిన్న చిన్న సమస్యలు (ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటివి) పేర్కొంటూ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ ప్రకారం, 2025 జనవరి 20 నుంచి ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రద్దు చేసిన 4,736 సెవిస్ రికార్డులలో 50 శాతం మంది భారతీయ విద్యార్థులే కావడం గమనార్హం. వీరిలో ఎక్కువ మంది ఎఫ్-1 వీసా హోల్డర్లు, ఆప్టిమల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) చేస్తున్నవారే ఉన్నారు. ఓపీటీలో ఉన్నవారు ఇప్పటికే చదువు పూర్తిచేసి అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు.
మూర్తి లా ఫర్మ్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, కోర్టు జారీ చేసిన టీఆర్ఓలు ప్రస్తుతానికి తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తాయి. కేసులో తుది తీర్పు వచ్చేవరకు విద్యార్థుల 'సెవిస్' రికార్డులు పునరుద్ధరించబడతాయి. అయినప్పటికీ టీఆర్ఓ మంజూరు చేయడం... కేసులో విజయావకాశాలు బలంగా ఉన్నాయని సూచిస్తుందని వారు పేర్కొన్నారు. చిన్న చిన్న కారణాలు, కొన్నిసార్లు నిరసనల సమీపంలో ఉండటం లేదా అభిప్రాయాలు వ్యక్తం చేయడం వంటి వాటికే 'సెవిస్' రద్దు చేస్తున్నారని, దీనికి స్పష్టమైన నియమ నిబంధనలను ప్రభుత్వం ఉదహరించడం లేదని న్యాయవాదులు వాదిస్తున్నారు. ఈ చర్యలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు గురవుతున్నారు. విద్యాభ్యాసం మధ్యలో ఉన్నవారు, భారీగా పెట్టుబడులు పెట్టినవారు భవిష్యత్తుపై అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారు. 'సెవిస్' రద్దు చేస్తే విద్యార్థి హోదా కూడా రద్దయినట్లేనా, కాదా అనే దానిపై కూడా స్పష్టత కొరవడిందని మూర్తి లా ఫర్మ్ తెలిపింది.

# రిడ్జ్ పాఠశాలలో ఘనంగా 'స్వర' మహోత్సవ కార్యక్రమ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో 'స్వర' మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రవీంద్ర విద్యాసంస్థల అధినేత శ్రీ జి. పుల్లయ్య మరియు ఆఫీసర్ కమాండిగ్ 9(ఎ) బాలికల బెటాలియన్ కల్నల్ జోబీ ఫిలిప్ తో కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి, మాట్లాడుతూ రాళ్ళను సైతం కరిగించే శక్తి సంగీతానికి ఉందనీ, లలిత కళల్లో మనిషిని ఆహ్లాదపరిచే కళ సంగీతమని, విద్యార్థులు చదువులతో పాటు అనేక సృజనాత్మక కళలను అలవరచుకోవాలని తెలియజేశారు.కల్నల్ జోబీఫిలిప్ మాట్లాడుతూ మానవుడు తన జీవనయానంలో ఎదురయ్యే అలసటను యాంత్రికతను దూరం చేసుకోవడానికి కళలను, కవితల్ని ఆలంబనగా చేసుకొని విజ్ఞాన మార్గంలో ప్రయాణించాడని తెలిపారు. పాఠశాల సి.ఇ.ఓ గోపీనాథ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇటువంటి కార్యక్రమం జరగడం ఇదే తొలిసారని, అది కూడా ఈ ఉత్సవానికి తమ



పాఠశాల వేదిక అయినందుకు తమకెంతో సంతోషంగాఉందని తెలిపారు. మనిషి ఆటవిక దశలోనే తన గానమాధుర్యంతో ఎండిన మోడుల్ని కూడా చిగురింపజేశారనితెలిపారు. తదనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో, సంగీత స్వర మాధుర్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యా సంవత్సరంలో వివిధ విభాగాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పతకాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో.సి.ఇ.ఓ సౌమ్యా గోపీనాథ్ , రవీంద్ర విద్యాసంస్థల ఛైర్మన్



జి.వి.ఎమ్.మోహన్ , రవీంద్ర విద్యాసంస్థల సలహాదారు మమత , రవీంద్ర గ్లోబల్ స్కూల్ సి.ఇ.ఓ వంశీగారు, కో.సి.ఇ.ఓ. సుప్రియ , డీన్ రాజేంద్రన్ , ప్రిన్సిపల్ రాజ్కమల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో, మహాత్మా జ్యోతిరావు పూలే,
# మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





ఆర్సియా బేగం 600/581



హారిక 600/589

**పాణ్యం, ప్రతినిధి, ఏప్రిల్,23,ప్రజా రిపబ్లిక్ న్యూస్:**
పాణ్యం 2024-2025 విద్యా సంవత్సరమునకు గాను నేడు వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మహాత్మా జ్యోతిరావు పూలే, మోడల్ స్కూల్ విద్యా సంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయని మండల విద్యా శాఖ అధికారి కోటయ్య, మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరెమ్మ ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దినేష్ కుమార్,బలపనూరు హీడ్మాస్టర్ నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కోటయ్య మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకు గాను పాణ్యం లో అత్యధిక మార్కులు మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్ చెందిన, బి. హారిక 600/589.యన్ జయ మాధవి బాయ్ 600/588,మని వర్షిత 600/584,మండలంలోని బలపనూర్ జిల్లా జడ్పిహెచ్ పాఠశాలల్లో యమ్ ఆర్సియా బేగం 581 సాధించారుమా విద్యార్థులుఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడ సులువుగా అర్థమయ్యేట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, కృషి చేసిన ప్రిన్సిపల్ లకు, కోఆర్డినేటర్సు, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రసూతి మరణాలు జరగకూడదు

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 23: (రిపబ్లిక్ న్యూస్)**
ప్రసూతి మరణాలు సంభవించకుండా తల్లులకు సరైన సమయంలో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రసూతి మరణాలకు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 22 నుండి ఫిబ్రవరి 13 వరకు సంభవించిన 6 మాతృమరణాలకు సంబంధించి నివేదికలను పరిశీలిస్తూ మాతృ మరణాలు ఎలా జరిగాయి, వాటి కారణాలు ఏంటి అని కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులను, ఏఎన్ఎమ్ లను ఆరా తీశారు.. రికార్డులను పరిశీలించి , బిపి, హిమోగ్లోబిన్, బరువు తదితర అంశాలతో పాటు గర్భవతులుగా రిజిస్టర్ అయినప్పటి నుండి అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, మెడికల్ ఆఫీసర్ లు ఏ విధమైన పోషకాహారం, చికిత్స అందించారు అని క్షుణ్ణంగా పరిశీలించారు..కమిటీ సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మాతృ మరణాలకి సంబంధించి క్లిష్టమైన కేసులు ఏవైనా ఉంటే కమిటీ మెంబర్లు ఖచ్చితంగా సంబంధిత హాస్పిటల్ ని తనిఖీ చేసి వైద్య సిబ్బందితో మాట్లాడి, నివేదిక అందచేయాలని కలెక్టర్



ఆదేశించారు..నివేదికను బట్టి తగిన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని సూచించారు..కొన్ని కేసులకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు హాజరు కాకపోవడంతో కుటుంబ సభ్యులను సమావేశానికి పిలిచినట్లు అక్నాలెడ్జ్మెంట్ కూడా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు..మాతృ మరణాల నివారణకు వీలుగా ఇంతవరకు జరిగిన మరణాల కేస్ లను అధ్యయనం చేసి, ఏమి జరిగింది, ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఎలాంటి చర్యలు తీసుకుని ఉండాల్సి ఉంది వంటి అన్ని అంశాలతో నివేదికను తయారుచేసి అన్ని హాస్పిటల్ లకు అందచేస్తే, ఉపయోగం ఉంటుందని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు..గర్భిణీ స్త్రీలకు 8,9 నెలల్లో ప్రతి వారం పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు హై బిపి ఉన్నట్లయితే, వారి కుటుంబ సభ్యులను





ఒప్పించి హాస్పిటల్ లో చేర్పించాల్సిన బాధ్యత మెడికల్ ఆఫీసర్ల మీద ఉందన్నారు... గర్భిణీ స్త్రీలకు ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత చికిత్స అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..ససమావేశంలో డీఎంహెచ్వో డా.శాంతి కళ, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు..

# "పది " ఫలితాల్లో కేశవరెడ్డి విద్యార్థుల ప్రభంజనం

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం విడుదలైన %SSC% ఫలితాల్లో నగరంలోని వెంకటరమణ కాలనీలోనిలికేశవరెడ్డి పాఠశాల ఐ.ఐ.టి. మెడిసిన్ ఫౌండేషన్ విద్యార్థులు మరొకసారి "విజయభేరి"ని మ్రోగించిన సందర్భంగా అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలోని ఐఐటి మెడిసిన్ ఫౌండేషన్ ద్వారా వేల మంది విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంతోపాటు కో కరికులం ఆక్టివిటీస్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ సర్వతోముఖాభివృద్ధికి తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఆ క్రమంలోనే %SSC%- 2024-25 ఫలితాల్లో నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలోని



పి. తన్మయి గాయత్రి(597), షేక్ సుమేర (595) , పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి(595), ఎ. వెంకట అభినవ్ (593) యన్. సోహిని (593), కె. వైష్ణవి (593 ) , 1 నుండి 6" "స్టేట్" అత్యుత్తమ ర్యాంకులతో వరుసగా రెండవ హ్యాట్రిక్ కి నాంది పలుకుతూ .... మరొకసారి విజయ విహారం చేశామన్నారు. అలాగే ఈ సంవత్సరంలో తమ సంస్థ నుండి ఇద్దరు ఐఏఎస్ లను అందించామని ఎంతో మంది డాక్టర్లు ఇంజనీర్లను తయారు చేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను,అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలులో విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)**
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కర్నూలు జిల్లా గోవర్ధన గిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సోడా మహిత 600 మార్కులకు 540 మార్కులుబి సాధించగ, మరో విద్యార్థి దుదేకుల వహిదాభి 513 మార్కులు సాధించారు. ఇద్దరు విద్యార్థులను ప్రిన్సిపాల్ జంబులన్న అభినందించారు.





# మహిళకు టోకరా కేసులో అఘోరీకి రిమాండ్

### పూజల పేరుతో మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు
### పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
### అఘోరీని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు



**,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రత్యేక పూజల పేరుతో ఓ మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి మోసగించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అఘోరీకి చేవెళ్ల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు అఘోరీని అదుపులోకి తీసుకుని, అనంతరం కోర్టు ముందు హాజరుపరిచారు.వివరాల్లోకి వెళితే, ఓ మహిళ తన సమస్యల పరిష్కారం కోసం అఘోరీని ఆశ్రయించారు. ప్రత్యేక పూజలు చేస్తే అన్ని కష్టాలు తొలగిపోతాయని నమ్మించిన అఘోరీ, సదరు మహిళ నుంచి దశలవారీగా సుమారు రూ.10 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే, ఎంతకాలమైనా తన సమస్యలు తీరకపోవడం, అఘోరీ ప్రవర్తనపై అనుమానం రావడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అఘోరీని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ప్రాథమిక ఆధారాలు, వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, అఘోరీకి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో అఘోరీని సంగారెడ్డి సబ్ జైలుకు తరలించారు.ఈ సందర్భంగా అఘోరీ మాట్లాడుతూ, తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని, తాను పోలీసుల దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని తెలిపింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరిసిన విద్యా కుసుమాలు

### : పేదరికం వదిలి చదువులో ముందుండి : మండలంలో బాలికలదే హవా
### : విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

**నందికొట్కూరు , ఏప్రిల్ 23, (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రప్రభుత్వం పదవతరగతి 2024-25 పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాల్లో రాణించారు. పేదరికం వదిలి చదువులో రాణిస్తూ మండల టాపర్లుగా నిలుస్తున్నారు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు. అందుకు నిదర్శనమే మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు, నందికొట్కూరు ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులే..

నందికొట్కూరు మండల, పట్టణ పరిధిలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల, ఉర్దూ పాఠశాలలు 11 ఉన్నాయి. ఇందులో పదవతరగతి పరీక్షలకు 668 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో బాలికలు 276 మంది, బాలురు 214 మంది పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైనట్లు ఎం ఈ ఓ సుభాన్ తెలిపారు. నందికొట్కూరు మండల వ్యాప్తంగా మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో



దాదాపు 74 శాతం మంది పాస్ అయ్యారని సంతోషం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ కొట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి. పావని 581 మార్కులు, అలాగే పింజరి మెహ్రున్ 563, నందికొట్కూరు బాలికల పాఠశాలలో పి అనిత 563, కే మనస్విని 560 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల ఫలితాలకు ధీటుగా



రాణిస్తున్నారని మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎం ఈ ఓ తెలిపారు..

-

జూపాడుబంగ్లా మండలం భాస్కరాపురం గ్రామానికి చెందిన మద్దూరు రాజు, మద్దూరు శ్యామలమ్మ దంపతుల కుమార్తె మద్దూరు మహిమ జ్యోతి పగిద్యాల మండలం లక్ష్మాపురం అంచె



వద్ద ఉన్న అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల లో పదవతరగతి చదువుతుంది. ఈ విద్యార్థిని మద్దూరు మహిమ జ్యోతి 533 మార్కులు రావడంతో గ్రామంలో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఇద్దరు కూలి పనులు చేసుకుంటూ మహిమ జ్యోతిని చదివిస్తున్నారు. వారు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదువుతూ ఉండటం ఆనందంగా ఉందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జడ్పీ పాఠశాలలో మెరిసిన ఆణిముత్యం

### - సత్తా చాటిన వడ్డెమాన్ పాఠశాల విద్యార్థి
### - నల్లమల జస్వంత్ ను అభినందించిన ఉపాధ్యాయ బృందం

**నందికొట్కూరు , ఏప్రిల్ 23, (రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థిని ,విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు . అందులో భాగంగానే బుధవారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్లమల్ల జస్వంత్ అనే విద్యార్థి 516 మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాల ప్రధమ టాపర్ గా నిలిచారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థి జస్వంత్ ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ పాఠశాల హెడ్మాస్టర్ జుబేదా, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అల్లి హుస్సేన్ ,రఫీ అహ్మద్, నౌమాన్ హుస్సేన్, హబీబుల్లా, శివ కోటిరెడ్డి మరియు ఉపాధ్యాయురాలు శివమ్మ, నాగ సుశీల, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వరకట్న దాహానికి మరో అబల బలి

**- కొడిమ్యాలలో వరకట్నం అందలేదని వివాహిత దారుణ హత్య..?**

**- పోలీసుల అదుపులో నిందితులు**



జమున అంత్యక్రియల్లో చితికి నిప్పంటిస్తున్న తల్లి పోచమ్మ



మృతురాలు జమున ( ఫైల్ ఫోటో

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23( రిపబ్లిక్ న్యూస్)**

వరకట్న దాహానికి మరో అభల బలైన సంఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానిక వర్గాల సమాచారం మేరకు జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కొమ్ము జమున (అలియాస్ దుబ్బాక జమున) ను కోడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక రాహుల్ కు ఇచ్చి వివాహం చేశారు. పెండ్లి సమయంలో లాంఛనాల ప్రకారం సామాగ్రితో పాటు లక్షల్లో వరకట్నం ముట్ట చెప్పారు. కాగా రాహుల్ ఇతర మహిళతో అక్రమ సంబంధం నడుపుతూ, అదనంగా వరకట్నం తీసుకురావాలని జమునను వేధించేవాడని స్థానికుల ద్వారా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా జమున మృతి చెందడంతో వరకట్న దాహానికి తమ బిడ్డను హత్య చేశారని జమున తల్లిదండ్రులు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. హత్యకు గురైన జమున మృత దేహానికి బుధవారం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహణ లో జగిత్యాల డీఎస్పీ డి.రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ లు ప్రత్యక్షంగా హాజరై జమున హత్య కేసును శోధిస్తూ, జమున హత్యకు గల బలమైన కారణాల కోసం పలు కోణాల్లో విచారణ జరుపుతున్నారు. జమున భర్త రాహుల్ తో పాటు అత్త - మామలను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం...? పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పాకిస్తాన్ ఉగ్ర దాడిని ఖండించిన

## ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)**

జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహాల్గం లోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాద ప్రేరేపిత సంస్థ "%ఒష్త్రవ =వంఱఞఅఎవ టతీశీత్%"అనే ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిలో 28మంది మృతి చెందడం, 20 మందికి తీవ్ర గాయాలు కావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందినని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ తక్షణమే వారికి ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాలకు భరోస కల్పించాలని కేంద్ర ప్రభుత్వ న్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తరపున అండగా ఉండి ఆదుకుంటాంమని ఆయన అన్నారు

# ఉగ్రదాడి ఘటనను ఖండిస్తూ కొవ్వొత్తులతో



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)**

పహల్గామ్ ఉగ్రదాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ధర్మారం మండలం కొత్తూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు గ్రామస్తులు నివాళు లు అర్పించారు పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యంత ప్రామాణికమైన, నాణ్యమైన విద్య





**- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. వసంత**

**పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23( రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని నందిమేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చివరి వర్కింగ్ డే సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. వసంత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యంత ప్రమాణికమైన, నాణ్యమైన విద్య అందజేయబడుతుందని పేర్కొన్నారు. గతంలో మా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యా బోధన తీరులో రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలు, పథకాలు సాధించారని వివరిస్తూ, పతకాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఎండాకాలం పాఠశాల సెలవు రోజుల్లో విద్యార్థులు సెల్ ఫోన్ వాడకంపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని, సెల్ ఫోన్ విద్యార్థుల దృష్టిని భిన్న దశలకు మళ్ళిస్థాయని, ఇది వారి విద్యా విధానం పై ప్రభావం చూపుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలు సెల్ ఫోన్ కు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖా నుండి కానిస్టేబుల్ సతీష్ పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పదార్థాల పై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, మీరు మీ లక్ష్యాలపై దృష్టి పెట్టి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు. గతంలో జరిగిన పలు సంఘటనల గురించి విద్యార్థులకు వివరించారు డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలు,సిగరెట్లు, మద్యపానం తో ప్రమాదాలు దాని చట్టపరమైన పరిణామాలు మరియు మానసిక ఆరోగ్యం పై ప్రభావాలను వివరించారు. సెల్ ఫోన్ లో గేములు, అనవసరమైన యాప్ లతో కాలక్షేపం చేయవద్దని హెచ్చరించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల కు వచ్చిన మార్కుల జాబితా ప్రోగ్రెస్ కార్డులను అంద చేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీష్, పాఠశాల ఇన్చార్జి బి. రాజ్ కుమార్, ఉపాధ్యాయులు. దేవరాజ్, మహేందర్, నాగయ్య, రజిత, అర్పితారెడ్డి, వసంత, పద్మశ్రీ, అనురాధ జమున,పీడీ సౌజన్య, రాజ్యలక్ష్మి, మధు, తాజోద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొండ మౌనిక, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నార

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అఖిలేష్ యాదవ్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక సుజాత - రాజు యాదవ్ దంపతుల కుమారుడు ఎలుక అఖిలేష్ యాదవ్ ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగం లో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభను కనబరిచి సత్తా చాటాడు. ఈ సందర్భంగా పలువురు యాదవ సంఘం నాయకులు, గ్రామస్తులు అఖిలేష్ యాదవ్ ను అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఫ్యాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ సత్తయ్య, మాజీ సర్పంచ్ కె వి.రవీందర్ నాయకులు నక్క కొమురయ్య, నాగయ్య, గోత్యూరి చంద్రయ్య ( చందు),నక్క రాజయ్య, తొట్ల లక్ష్మీరాజం, కాడ మొగిలి, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని భీమ్ రాజ్ పల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ప్రధమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములు బ్రహ్మశ్రీ అత్తులూరి బాల శంకర్ శాస్త్రి, నాగుల మల్యాల వీరాచార్యుల చేతుల మీదుగా ఆలయ ధర్మకర్త చింతపండు తిరుపతిరెడ్డి- శశికళ దంపతుల ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం వేకువ జామున ప్రాతః కాలమున ఆలయంలో గణపతి పూజ పుణ్యాహవాచనం, అఖండ స్థాపన, పంచగవ్య ప్రసన, బ్రహ్మ కలుశ స్థాపన, సర్వదేవతావాహనం, అష్టోత్తర శతకలశ దేవతల వాహనం, అగ్ని ప్రతిష్టాపన హెూమాలు, మహిళలచే సామూహిక కుంకుమార్చన పూజలను ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జెసి కందుకూరి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మెన కుమార్, వైస్ చైర్మన్ సింగారపు మహేష్, సభ్యులు కంది స్వామి, సింగారపు లచ్చయ్య, రేవెల్ల సత్తయ్య, పొట్ట తిరుపతి, చింతల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ దూస రవి, సామల జనార్ధన్ , కిరణ్,రేవెల్ల గంగయ్య, బ్రాహ్మణులపల్లి వెంకన్న, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి ఘటనను ఖండిస్తూ బీజేవైఎం కొవ్వొత్తుల ర్యాలీ

**జగిత్యాల జిల్లా ప్రతినిధి**

**ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)**




జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి చౌరస్తా లో బీజేవైఎం ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద నుండి కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పిస్తూ, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రావు హనుమంతరావు, ఉపాధ్యక్షుడు గోపినవేణి గంగాచలం యాదవ్, తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా లతోపాటు బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కటైన కాశ్మీర్.. అంతటాహైఅలెర్ట్ !

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ (జంగ మహేందర్)**

ఎఉద్దేశ్యంతో ఉగ్రవాదులు దాడులు చేశారో తెలియదు కానీ కాశ్మీరీల నుంచే ఈ దారుణ మారణ కాండకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

కాశ్మీరీలు ఒక్కటి అయ్యారు. స్వచ్ఛందంగా వారంతా బంద్ పాటిస్తున్నారు. వ్యాపారులు, ఇతర వర్గాలతో పాటు స్థానిక ప్రజలు అంతా ఉగ్ర దాడిని ఖండిస్తూ రోడ్ల పైకి రావడం మారిన కాశ్మీర్ దృశ్యాన్ని ఆవిష్కరిస్తోంది.నిజానికి చూస్తే భారత్ లో కాశ్మీర్ అంతర్భాగం అంటూ ఆరేళ్ళ క్రితం 370 అధికరణను తొలగించారు. స్వయం ప్రతిపత్తిని రద్దు చేసి దేశంతో కాశ్మీర్ ని పూర్తిగా కలిపారు. దీని మీద మొదట ఎలాంటి భిన్న వాదనలు ఉన్నా గడచిన ఆరేళ్ళ కాలంలో కాశ్మీరులో సామాజిక ఆర్థిక జీవనం మెరుగు పడింది.

దేశం నలుమూలల నుంచి కాశ్మీర్ కి పర్యాటకులు పెద్ద ఎత్తున రావడంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగాయి. అంతే కాదు వ్యాపారాలు విస్తరించాయి ఒక విధంగా లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అయింది. యాక్టివిటీ బాగా పెరిగింది. దాంతో స్థానికంగా ఉన్న అత్యధిక శాతం ప్రజలకు ఇదంతా బాగానే ఉంది.

ఈ నేపథ్యంలో ఉగ్ర దాడి జరగడంతో స్థానిక ప్రజలు ఆగ్రహావేశాలకు లోను అవుతున్నారు. దీని వల్ల బయట సమాజం ప్రజలు కాశ్మీర్ కి రారని నమ్మరని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక చూస్తే కనుక ఏ ఏటికి ఆ ఏడు కాశ్మీర్ కి వెళ్ళే పర్యాటకుల సంఖ్య బాగా పెరుగుతోంది. గత ఏడాది చూస్తే కనుక మూడు కోట్ల మందికి పైగా టూరిస్టులు కాశ్మీర్ ని సందర్శించారు అన్న లెక్కలు ఉన్నాయి.ఇంతలా ఆదాయం వ్యాపారం బాగా పెరిగిన నేపథ్యంలో మళ్ళీ పాత కాశ్మీర్ ని చూపించాలనుకున్న ఉగ్ర మూకలు చేసిన ఈ వికృత చేష్టలు వల్ల సగటు కాశ్మీరీలు మండిపడుతున్నారు. దాంతో వారే పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్ల మీదకు రావడం జరిగింది. దీంతో అక్కడ ఉన్న రాజకీయ పార్టీలు కాశ్మీర్ కి ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలని నిత్యం డిమాండ్ చేసే వారు వివిధ వర్గాలు అంతా కూడా ఈ ఉగ్ర దాడిని ఖండించడం జరిగింది. అంతే కాదు వారంతా కూడా బంద్ కి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించాల్సి వచ్చింది.



ఇది మారిన కాశ్మీర్ రాజకీయ ముఖ చిత్రాన్ని స్పష్టం చేస్తోంది. ఆరేళ్ళుగా కాశ్మీర్ లో జరిగిన అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కి ఇది ఒక అచ్చుమైన నిదర్శనం అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే కాశ్మీర్ సోదరులకు సాయం చేస్తామని ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ ప్రకటించడం ఆ వెంటనే ఉగ్ర దాడులు జరగడంతో కాశ్మీరీలు అంతా పాక్ మీద విరుచుకుపడుతున్నారు.

భారత్ నుంచి కాశ్మీర్ ని వేరు చేయాలని చూసిన పాక్ కానీ లేదా తెర వెనక శక్తులకు కానీ ఈ పరిణామాలు మింగుడుపడటం లేదు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కాశ్మీర్ లో స్థానిక ఉగ్ర వాదులు బాగా తగ్గిపోయారు. ఎక్కువ మంది విదేశీ ఉగ్రవాదులే ఉన్నారని అంటున్నారు. అయితే వారికి కొంతమంది నుంచి ఎంతో కొంత సాయం లభిస్తోంది అన్నది ఉన్నప్పటికీ మునుపటిలా కాశ్మీర్ లో భయోత్పాతం క్రియేట్ చేసి అక్కడ ప్రజలను తమ వైపునకు తిప్పుకునే సన్నివేశం అయితే ఇపుడు లేదనే అంటున్నారు.

ఇవన్నీ ఇలా ఉంటే కాశ్మీర్ నుంచే పాక్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్లు రావడం కూడా ఇక్కడ ప్రత్యేకంగా గమనించాలి. ఈ విధంగా ఉగ్ర దాడుల వల్ల దాయాది వ్యూహాలు ఏమైనా బూమరాంగ్ అయింది అని అంటున్నారు. ఇంకో వైపు కాశ్మీర్ మొత్తానికి సంబంధించి హైఅలెర్ట్ ప్రకటించారు.అనేక ప్రాంతాల్లో భారీగా భద్రతా దళాలను రంగంలోకి దించారు. అన్ని చోట్లా చెక్ పోస్టులా ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. ఫ్రస్తుతం జమ్మూ కాశ్మీర్ లో చీమ చిటుక్కుమన్నా క్షణాల్లో తెలుసుకునే పరిస్థితి ఉంది. ఉగ్ర మూకల కోసం కూంబింగ్ స్టార్ట్ అయింది. పరిస్థితి అయితే నివురు గప్పిన నిప్పులా ఉంది అని చెప్పాల్సి ఉంది.

# 796లో కీర్తి సురేష్‌కి చోటు..!



'మహానటి' ఫేం కీర్తి సురేష్ బేబీ జాన్ సినిమాతో హిందీలో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన హిందీలో ఆఫర్లను సొంతం చేసుకుంటూనే ఉంది. ప్రస్తుతం ఒక హిందీ వెబ్ సిరీస్‌లో నటిస్తున్న కీర్తి సురేష్ ప్రస్తుతం రెండు హిందీ సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మరోవైపు తమిళంలోనూ కీర్తి సురేష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేస్తుంది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేష్ తెలుగు సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోవడంతో ఆమె అభిమానులు అసంతృప్తితో ఉన్నారు. ఎట్టకేలకు కీర్తి సురేష్ తెలుగు సినిమాలో కనిపించబోతుంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందబోతున్న తెలుగు – తమిళ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి.వెంకీ అట్లూరి దర్శకత్వంలో గత ఏడాది వచ్చిన లక్కీ భాస్కర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్థిక నేరాలకు సంబంధించిన కథతో ఆ సినిమాను రూపొందించిన వెంకీ అట్లూరి కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. దుల్కర్ సల్మాన్ నటించిన ఆ సినిమా తెలుగు, తమిళ్, మలయాళంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హిందీ వర్షన్‌కి ఓటీటీలో మంచి స్పందన దక్కింది. అందుకే వెంకీ అట్లూరి తదుపరి సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కాస్త గ్యాప్ తీసుకున్న వెంకీ అట్లూరి తదుపరి సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టాడు. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం తమిళ్ స్టార్ హీరో సూర్యతో వెంకీ సినిమా ఉండబోతుంది.సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో ద్వి భాష చిత్రంగా రూపొందబోతున్న ఈ సినిమాకు '796 సీసీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మారుతి కార్ల కంపెనీ భారతదేశంకు రావడం వెనుక జరిగిన ఒక ఆసక్తికర కథాంశంను ఈ సినిమాతో దర్శకుడు చూపించబోతున్నాడు. 796 సీసీ అనేది మారుతి కారు ఇంజన్ కెపాసిటీని చూపిస్తుందని సమాచారం అందుతోంది. సూర్య గతంలో ఆకాశమే నీ హద్దురా అనే బయోపిక్‌ను చేశాడు. ఆ సినిమాకు మంచి స్పందన దక్కింది.




# హృదయ విదారకం..

కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడితో ఒక్కసారిగా భారత్ ఉలిక్కిపడింది. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చినవారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 26 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోగా... మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సినీ సెలబ్రెటీలు సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా మెగాస్టార్ చిరంజీవి, జూనియర్ ఎన్‌టీఆర్, మంచు విష్ణు స్పందించారు. ఇది భయంకరమైన, హృదయవిదారక ఘటనగా చిరు పేర్కొన్నారు. అలాగే పహల్గాం దాడి బాధితుల గురించి తెలిసి హృదయం ద్రవించిపోయిందని తారక్ అన్నారు. పహల్గాంలో జరిగిన పిరికి దాడి హృదయ విదారకం అని మంచు విష్ణు తెలిపారు.జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది అమాయక పర్యాటకులను బలిగొన్న దారుణమైన దాడి భయంకరమైనది, హృదయ విదారకమైనది. ఇది క్షమించరాని క్రూరమైన చర్య. మరణించిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి జరిగిన నష్టాన్ని ఏదీ పూరించలేదు. వారి కోసం నా సంతాపం, ప్రార్థనలు అని చిరంజీవి ట్వీట్ చేశారు. "పహల్గాం దాడి బాధితుల గురించి తెలిసి హృదయం ద్రవించిపోయింది. దాడిలో మృతిచెందిన వారి కుటుంబాలకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలి. శాంతి, న్యాయం కోసం ప్రార్థిస్తున్నా" అని తారక్ రాసుకొచ్చారు. "పహల్గాంలో జరిగిన పిరికి దాడి హృదయ విదారకం. తమవారిని కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇలాంటి సమయంలో మనం మరింత బలంగా నిలబడాలి. ఈ దుఃఖ సమయంలో ఐక్యంగా, స్ఫూర్తితో ఉండాలి. ఉగ్రవాదం మనల్ని ఎప్పటికీ విభజించలేదు. జై హింద్" అని మంచు విష్ణు ట్వీట్ చేశారు.




# ఓటీటీలోకి అషురెడ్డి సిరీస్...

ప్రస్తుతం ఓటీటీ వేదికలపై విభిన్నమైన కంటెంట్‌తో వెబ్ సిరీస్‌లు, సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఈ క్రమంలో, సోషల్ మీడియా ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న అషురెడ్డి ప్రధాన పాత్రలో నటించిన తాజా వెబ్ సిరీస్ ఒకటి ఎలాంటి పెద్ద ప్రచార ఆర్భాటం లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలైంది. 'ఎవరు ఎప్పుడు ఎక్కడ' పేరుతో తెరకెక్కిన ఈ సిరీస్ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది.పీఎస్ రావు దర్శకత్వంలో రూపొందిన ఈ వెబ్ సిరీస్ ఒక మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో అషురెడ్డితో పాటు నటి ధన్య బాలకృష్ణ, నటుడు కౌశల్ మందా, కమెడియన్ ఆటో రాంప్రసాద్ తదితరులు ముఖ్యమైన పాత్రలను పోషించారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'హంగామా' యాప్‌లో ఈ సిరీస్‌ను అందుబాటులో ఉంచారు. ఆసక్తికరంగా, తెలుగు వెర్షన్‌తో పాటు హిందీ భాషలో కూడా ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతుండటం విశేషం.సిరీస్ కథాంశం విషయానికి వస్తే, ఒక ఎమ్మెల్యే వద్ద పీఏగా పనిచేసే వ్యక్తి అనుమానాస్పదంగా మరణిస్తాడు. ఈ హత్య కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్న సమయంలో, కీలకమైన సాక్షులు కూడా ఒక్కొక్కరుగా హత్యకు గురవుతుంటారు. ఈ వరుస హత్యల వెనుక ఓ అమ్మాయి హస్తం ఉందని దర్యాప్తు బృందం అనుమానిస్తుంది. అసలు ఆ హత్యలు చేసింది ఎవరు? దాని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? చివరకు ఏం జరిగింది? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవడమే ఈ సిరీస్ కథాంశం. క్రైమ్, మిస్టరీ థ్రిల్లర్లను ఇష్టపడే వారు ఈ సిరీస్‌ను వీక్షించవచ్చు.

# అది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను



నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. తాజాగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, తల్లిగా చాలా విరామం తర్వాత ఒక పవర్ ఫుల్ పాత్ర చేయడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్.కానీ నేను చేశాను. యాక్షన్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు. సినిమాలో అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. అందుకే సినిమాకి అద్భుతమైన ఫలితం వచ్చింది. –ఈ సినిమాలో తల్లితండ్రులు కొడుకుల బంధాన్ని బలంగా చూపించడం జరిగింది. ఈ కథని దర్శకుడు పర్ఫెక్ట్‌గా హ్యాండిల్ చేశారు. మంచి సినిమా చేశామనే తృప్తి వందశాతం వుంది. చాలామంది మహిళలు ఫోన్ చేసి సినిమా అద్భుతంగా వుంది, మదర్ అండ్ సన్ ఎమోషన్ కట్టిపడేసిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరీక్షల వలన కొందరు చూడలేకపోయారని నాకున్న సమాచారం. బుధవారం అందరం వెళ్తామని చెబుతున్నారు. దీంతో ప్రేక్షకాదరణ ఇంకా అద్భుతంగా ఉండబోతోంది. ఈ సినిమా క్లైమాక్స్ విన్నప్పుడు నేను చాలా షాక్ అయ్యాను.

చాలా కొత్తగా ఉందనిపించింది. హీరో అలా చేయడం అనేది ఫస్ట్ టైం వింటున్నాను. అసలు ఫ్యాన్స్, ఆడియన్స్ ఒప్పుకుంటారా అనిపించింది. నిజంగా అది ఒక ప్రయోగం. అది ఆడియన్స్‌కు నచ్చింది. కెరీర్ ప్రారంభం నుంచి నా ట్రాకే సపరేటు. ప్రతిఘటన, నేటి భారతం, కర్తవ్యం, ఒసేయ్ రాములమ్మ, మొండి మొగుడు పెంకి పెళ్ళాం.. ఇలా ఎన్నో వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఇన్ని రకాల పాత్రలు చేయడం నాకు కుదిరింది. ఇది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను.– నా కెరీర్‌లో చిరంజీవి, బాలకృష్ణ, కృష్ణ, శోభన్ బాబు%ౌ% ఇలా హీరోలు అందరితో ఫుల్ గ్లామరస్ రూల్స్ చేశాను. ఇటు చంద్రమోహన్ లాంటి హీరోలతో పని చేశాను. దాదాపు 60 మంది హీరోలతో కలిసి పని చేశాను. చాలా ప్రయోగాలు చేశాను. నా ప్రతి సినిమాకి వేరియేషన్ ఉంటుంది. ఒకదానికి ఒకటి పోలిక ఉండదు. ఇదంతా అదృష్టంగా భావిస్తున్నాను. దేవుడు నాకు అలా రాసిచ్చాడు" అని అన్నారు.



# అనుపమని పట్టించుకోరేంటి..?

అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు.కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు.ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది.తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు అన్నది తెలియదు కానీ అనుపమ ఫ్యాన్స్ మాత్రం ఆమెను మరిన్ని సినిమాల్లో చూడాలని కోరుతున్నారు. ఈమధ్య ధృవ్ తో ఆమె కిస్సింగ్ ఫోటో ఒకటి వైరల్ కాగా అది సినిమాలోది అంటూ హడావుడి చేసినా అసలు విషయం ఏంటన్నది మాత్రం తెలియలేదు. ఐతే కోలీవుడ్ లో మాత్రం అనుపమ వరుస ఛాన్స్ లతో అదరగొట్టేస్తుంది.

# ధనుష్ కెరీర్‌లో హయ్యెస్ట్ బడ్జెట్ మూవీగా 'కుబేర'

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న చిత్రాల్లో దర్శకుడు శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేస్తున్న 'కుబేర' ఇప్పటికే మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ధనుష్, అక్కినేని నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో ఈ సినిమాపై సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. శేఖర్ కమ్ముల తనదైన మార్క్‌తో ఈ సినిమాను కొత్త పంథాలో తెరకెక్కిస్తున్నాడు.ఇక ఈ సినిమా ధనుష్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ బడ్జెట్ చిత్రంగా నిలిచింది. కుబేర చిత్రాన్ని ఏకంగా రూ.130 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా కోసం ధనుష్ రికార్డు స్థాయిలో రూ.30 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇది ధనుష్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ రెమ్యునరేషన్ అని సినీ సర్కిల్స్ టాక్. ఇక మరో కీలక పాత్రలో నటిస్తున్న అక్కినేని నాగార్జున ఈ సినిమా కోసం రూ.14 కోట్లు తీసుకుంటున్నాడట.అటు అందాల భామ రష్మిక మందన్న ఈ మూవీ కోసం రూ.4 కోట్ల తీసుకుంటుండగా.. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమా కోసం రూ.3 కోట్ల తీసుకుంటున్నాడట. దీంతో 'కుబేర' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాను జూన్ 20న పలు భాషల్లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.



## వేసవి సెలవుల్లో 8 నుండి 12 తరగతి విద్యార్థులకు వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ

### -జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**కర్నూలు, ప్రతినిధి ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలోని 8 నుండి 12 తరగతి విద్యార్థులకు వేసవి సెలవుల్లో వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు..బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లోనైపుణ్య శిక్షణ కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా లో ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు వేసవి సెలవులలో వర్చువల్ విధానం లో 21 వ సెంచరి ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ వారి ద్వారా నైపుణ్య కోర్స్ ను ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. గ్రామీణ, పేద, మధ్య తరగతి పిల్లలు సైతం జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపిక అయ్యేందుకు ఈ ఫౌండేషన్ కోర్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని, అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలు తమ ఇంటి వద్దే ఉండి ఆన్లైన్ లో ఈ కోర్స్ ను నేర్చుకోవచ్చని, కృష్ణప్రదీప్ 21 వ సెంచరీ %ఋూూ% అకాడమీ, హైదరాబాద్ కు చెందిన సీనియర్ ఫాకల్టీ ఈ సబ్జక్ట్స్ పై పూర్తి అవగాహన కల్పిస్తారని తెలిపారు.

జిల్లా విద్యా శాఖాదికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ఈ క్లాస్ లను యూ ట్యూబ్ లో కూడా ఉంచుతామని, ప్రతిరోజు జరిగిన పాఠ్యంశాలపై హెూమ్ వర్క్ కూడా ఉంటుందని,మెటీరియల్ %జూంట% లో విద్యార్థి మొబైల్ కు పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధి కల్పనాధికారి సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

### నేరా నియంత్రణకు గ్రామసభలు ద్వారా వివిధ అవగాహన కార్యక్రమాల ఏర్పాట్లు

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా





**నంద్యాల క్రైం, ఏప్రిల్ 23, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలోని పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న గ్రామ, పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, గంజాయి, అక్రమ మద్యం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా మొదలగునవి జరగకుండా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరుగుతుంది. గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన కల్పించడంతోపాటు రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళలపై జరిగే నేరాలు, గ్రామాలలో అల్లర్లు గొడవలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులు గ్రామసభలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు సులువుగా అర్థం చేసుకునేలా అవగాహనలు కల్పించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన జూదం, నాటు సారా తయారీ రవాణా, విక్రయం, ఓపెన్ డ్రింకింగ్ మొదలగు వాటిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఉగ్రవాదుల పిరికిపందల చర్యలను ఖండిస్తున్నాం




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)** జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ చింతా సురేష్ బాబు సూచనలతో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్, బైసరన్ ఉగ్రవాద దాడిలో బలైన భారతీయులకు కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో గాంధీ విగ్రహం ముందర సంతాపం తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు %ాదీఎ% సుబ్బయ్య మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ దేశం మొత్తం ఈ రోజున ఐక్యతను స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యతను గుర్తు చేసుకుంటూ ఈ మూడు రోజులు సంతాప దినాలుగా జనసేన పార్టీ ప్రకటించందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటిక షబ్బీర్, రామ్మోహన్, మౌలాలి, నగేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరోన లో రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్ళను పునరుద్దరించండి..



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 23(రిపబ్లిక్ న్యూస్)** : కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్ళు,ఎక్స్ప్రెస్ రైళ్లను పునరుద్దరించి ప్రధానం గా బెంగుళూరు, హుబ్లీ నుండి హాస్పట,బళ్లారి మీదుగా నిరంతరం కరువు ప్రాంత జిల్లా లు అనంతపురం, గుంతకల్లు, డోన్ మీదుగా, నంద్యాల, పూర్వ రాజధాని కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడ మీదుగా కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజలకు తక్షణమే సౌకర్యం కల్గించేందుకు కృషి చేయాలని కోరుతూ మాజీ కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి, డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ని, గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజర్ కి డోన్ రైల్వే స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు ద్వారా సిపిఐ ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ఎండోస్కోపీ అల్ట్రా సౌండ్ రోగులకు ప్రయోజనకరం

### - డాక్టర్ రాజేంద్రప్రసాద్. : ముక్కు ఎండోస్కోపీ సైనస్ చికిత్సలకు ఒక వరం- డాక్టర్ మణిదీప్




వైద్య సదస్సులో మాట్లాడుతున్న చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్.

**నంద్యాల ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్) :** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో,మైక్రో నాలెడ్జ్ అకాడమీ, మైక్రో ల్యాబ్స్ సహకారంతో మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కర్నూలు వృందా జీర్ణకోశ, లివర్ కేంద్ర జీర్ణకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ "జీర్ణకోశ వ్యాధుల నిర్ధారణలో, చికిత్సలో ఎండోస్కోపీ జీర్ణకోశ అల్ట్రా సౌండ్ ప్రయోజనాలు" అన్న అంశంపై మాట్లాడుతూ ఎండోస్కోపీ అల్ట్రాసౌండ్ రోగులకు ఒక వరం లాంటిది అన్నారు. నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ ,"ముక్కు సైనస్ సమస్యలకు ఎండోస్కోపీ శస్త్ర చికిత్సలు" అన్న అంశంపై ప్రసంగిస్తూ ఎండోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహించడం రోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, ఆస్పత్రిలో ఎక్కువ కాలం ఉండాల్సిన అవసరం ఉండదని అన్నారు. ముక్కు ఎండోస్కోపీ ద్వారా మెదడులో కొన్ని రకాల చికిత్సలు చేయడానికి కూడా అవకాశం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ వసుధ రాణి, నంద్యాల ప్రాంత వైద్యులు అధిక సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### హజ్ ఇన్ స్పెక్టర్లకు ఆన్ లైన్ లో సిపిఆర్ పై శిక్షణ హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక పర్యవేక్షణ



**అమరావతి ఏప్రిల్ 23( రిపబ్లిక్ న్యూస్) :** హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక ప్రణాళికా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. బుధవారం ఏపీ నుంచి వెళ్లే హజ్ యాత్రికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, హజ్ యాత్ర విజయవంతంగా ముగిసేలా పర్యవేక్షించే హజ్ ఇన్ స్పెక్టర్లకు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారికి ప్రాణహాని కలగకుండా, ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్ ( కార్డియో పల్మనరి రిససిటేషన్)పై ఆన్ లైన్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఏహెచ్ ఏ )ద్వారా శిక్షణ పొంది ధృవీకరించబడిన బి ఎల్ ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్), ఏ సిఎల్ ఎస్ (అడ్వాన్స్డ్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్) వంటి వివిధ కోర్సులకు గ్లోబల్ క్లినికల్ ఇన్స్ట్రక్టర్ డాక్టర్ సయ్యద్ జావేద్ అష్రఫ్ ప్రాణాలను కాపాడే శిక్షణను ఆన్‌లైన్‌లో విశదీకరించారు.మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఏపీ ప్రయాణికులకు సహకారం అందించే 12 మంది రాష్ట్ర హజ్ ఇన్ స్పెక్టర్ లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రాష్ట్ర హజ్ కమిటీ, సిబ్బంది ఆన్ లైన్ శిక్షణకు హాజరయ్యారు. హజ్ యాత్రలో ఉష్ణోగ్రతల హెచ్చు కారణంగా, అక్కడి వాతావరణంలో విపరీతమైన మార్పుల కారణంగా ఇక్కడి నుండి వెళ్లే హజ్ యాత్రికుల్లో కొందరికి ఆరోగ్యపరమైన చిక్కులు ఎదురవుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గతంలో కొన్ని కొన్ని ప్రాణనష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయని, అలాంటి విపత్కర పరిస్థితుల్లో హజ్ యాత్రికుల ప్రాణాలు కాపాడేందుకు క్షేత్రస్థాయిలో వైద్య రంగానికి సంబంధించిన కొంత అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం హజ్ యాత్రికుల పర్యవేక్షకులకు సిపిఆర్ పై నిష్ణాతులైన వైద్యుడితో ఆన్ లైన్ లో శిక్షణ ఇప్పించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. డాక్టర్ సయ్యద్ జావేద్ అష్రఫ్ మాట్లాడుతూ శిక్షణ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉష్ణోగ్రతల హెచ్చు నేపథ్యంలో వేడి తరంగాల నుండి రక్షణ చర్యలు, వేడితో అలసిపోయిన యాత్రికులకు అందించాల్సిన ప్రథమ చికిత్స, సిపిఆర్ పద్ధతులను వివరించినట్టు పేర్కొన్నారు.యాత్రికులందరూ సంతోషంగా, ఆరోగ్యంగా, విజయవంతంగా హజ్ యాత్ర ను నిర్వహించేలా రాష్ట్ర హజ్ ఇన్స్పెక్టర్లందరూ శిక్షణను ఆకలింపు చేసుకొని విధులు నిర్వహించాలని మైనారిటీ మంత్రి ఫరూక్ వారికి దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ జావేద్ ను మంత్రి ఫరూక్ అభినందించారు.

## పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్





**నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్, 23, రిపబ్లిక్ న్యూస్ :-** జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం లక్ష్మీ నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ ఎన్.శివప్రసాద్ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాణ్యం, సంగమేశ్వరం, సంజామల, బోయవాండ్లపల్లె గ్రామాల్లో గతంలో పర్యాటక అభివృద్ధి కోసం భూములను కేటాయించడం జరిగిందని సదరు భూములను మ్యూటేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పర్యాటక రంగ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను దురాక్రమణలకు గురికాకుండా పాణ్యం, సంగమేశ్వరం ప్రాంతాల్లో కంచె ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు తయారుచేయాలని పర్యాటక అభివృద్ధి అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అహెూబిలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2.5 ఎకరాల భూమి కేటాయిస్తే అందులో త్రీ స్టార్ హెూటల్ ఏర్పాటు చేయడంతో పాటు బండి ఆత్మకూరు మండలం పడమటూరు గ్రామంలో కెసి కెనాల్ కు పరీవాహక ప్రాంతానికి చెందిన 2 ఎకరాలు కూడా టూరిజంకు కేటాయిస్తే అందులో బోటింగ్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తే టూరిజం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సున్నిపెంట ప్రాంతంలో 178 ఎకరాల రెవెన్యూ భూములను గుర్తించామని అందులో పర్యాటకానికి అవసరమైన 50 ఎకరాలు గుర్తించాలని పర్యాటక అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బెల్లం గుహలు, మహానంది, అహెూబిలంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అహెూబిలం ప్రాంతంలో స్వదేశీ దర్శన్ కార్యక్రమం ద్వారా ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ ఏర్పాటు చేస్తున్నామని అందులో పార్క్, రెస్టారెంట్, ఫిల్మ్ థియేటర్ తదితర ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక అధికారి జాయింట్ కలెక్టర్ కు వివరించారు.

# అమరావతిలో మోడీ సభకు ముమ్మర ఏర్పాట్లు

### మరోమారు పరిశీలించిన మంత్రి నారాయణ



**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** రాజధాని అమరావతి ప్రాంతంలో ఏపీ మంత్రి నారాయణ పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు వచ్చే రహదారులను ఆయన పరిశీలించారు. గుంటూరు, ఏలూరు, విజయవాడ ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు సంబంధించి రహదారి మార్గాల విషయంలో అధికారులకు మంత్రి సూచనలు చేశారు. కొన్ని రోడ్లు వెంటనే వెడల్పు చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ అధికారులకు చెప్పారు. ప్రధాని మోడీ మే 2న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం కోసం వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోడ్లు, ట్రాఫిక్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాజధాని ప్రాంతంలో 64 వేల కోట్ల విలువైన టెండర్లు పిలిచాము. వచ్చే నెల 2న మరలా రాజధాని పనులు ప్రధాని మోడీ చేతుల మీదుగా రీ లాంచ్ జరుగు తుంది. వచ్చే నెల 2న ప్రధాని సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. 5 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అంచనా. రాజధానిలో కొన్ని రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పోలీసు శాఖ సమన్వయంతో సీఆర్డీఏ సిబ్బందితో రాజధాని ప్రాంతంలో పర్యటన చేశాం. 8 రోడ్డు మార్గాల్లో సభకు చేరుకోవచ్చు. తాడికొండ, హరిశ్చంద్రపురం, ప్రకాశం బెరేజ్.. ఇలా కొన్ని మార్గాల్లో సభకు చేరుకునే విధంగా ఏర్పాటు- జరుగుతుంది. 11 ప్రాంతాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేసాము. ప్రధాని హెలిప్యాడ్లో దిగిన తర్వాత సెక్యూరిటీ- సూచనల ప్రకారం ఒక కిమి రోడ్ షో ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు.

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

### భారత్ ఐక్యతను దెబ్బతీయలేరు: హఫీజ్



**అమరావతి,ఏప్రిల్ 23 (రిపబ్లిక్ న్యూస్):** పహల్గామ్ ఉగ్రవాద దాడిని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యులు హఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్యగా అఇవర్ణించారు. ఈ దాడిని అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ముష్కర మూకల పిరికిపంద చర్యగా పేర్కొంటూ, దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదని ఆయన చెప్పారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగపరిచే చర్యగా ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని హఫీజ్ ఖాన్ గారు అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటు-ంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని హఫీజ్ ఖాన్ ఆకాంక్షించారు మరియు ఈ దారుణ దాడికి తగిన శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని సూచించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com